

రైతులకు అండగా ప్రభుత్వం

రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు.

10లో▸



వేసవిలో జాగ్రత్తగా ఉండాలి

వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

10లో▸



ఘనంగా ధరిత్రి దినోత్సవం

ధరిత్రి దినోత్సవం సందర్భంగా దుద్యాల్ జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఎంఈఓ విజయ రామారావు మొక్కలు నాటారు.

11లో▸

న్యూస్‌రీల్

ఇండియా ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అశోక్‌కు చోటు



దౌల్తాబాద్: ఇండియా ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో యాంకి గ్రామానికి చెందిన అశోక్‌కు చోటు లభించింది. సూక్ష్మ చిత్రకళలో ఆయన చూపిన ప్రతిభకు గాను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్నారు. ఈయన కళను గుర్తించిన హర్యానాకు చెందిన ఇండియా ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సీఈఓ కపిల్‌సాహు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తనలాంటి కళాకారులను గుర్తించి భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ఆర్థిక సహకారం అందించాలని కోరాడు.

'లగచర్ల' రైతులకు పరిహారం

పది మంది రైతులకు
రూ.2.49కోట్ల విలువైన చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

తాండూరు: ప్రభుత్వం అందించిన భూ నష్ట పరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం పట్టా భూములు కలిగిన రైతుల నుంచి భూమిని సేకరించారు. పది మంది రైతుల నుంచి 12.19 ఎకరాల భూమికి సంబంధించి రూ.2,49,50,000 పరిహారం నిధులను మంగళవారం తాండూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ చెక్కులను తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు రైతుల నుంచి సేకరించిన భూమిలో పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయన్నారు. భూమి కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని వివరించారు. భూమి కోల్పోయిన రైతు కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై కేంద్ర బృందం ఆరా

తట్టెపల్లిలో పర్యటించిన ఎన్‌ఎల్‌ఎం టీం



గ్రామస్తులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం తట్టెపల్లి గ్రామంలో మంగళవారం కేంద్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా నేషనల్ లెవల్ మానిటరింగ్ టీమ్(ఎన్‌ఎల్‌ఎం) సభ్యులు, ప్రాజెక్టు ఆఫీసర్ వివేక్‌రాజు పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. అనంతరం వివేక్‌రాజు ఉపాధి హామీ పనులకు సంబంధించి సమస్యలపై ఆరా తీశారు. చేసిన పనికి కూలీ డబ్బులు చెల్లిస్తున్నారా అని లేదా అడిగి తెలుసుకున్నారు. తట్టెపల్లి శివారులోని అటవీప్రాంతంలో తవ్విన కందకాలను బృందం సభ్యులు పరిశీలించారు. నర్సరీ, చెరువు పూడికతీత, సూచిక బోర్డులు, వర్క్‌ఫైల్స్, జాబ్‌కార్డు అప్‌గ్రేడ్‌లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో ఏపీఓ నర్సింలు, ఈసీ కృష్ణ, టీఏ ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో సత్తా

ఇంద్రార్చితకు 739వ ర్యాంకు

షాద్‌నగర్: సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ విద్యార్థిని సత్తా చాటారు. పట్టణానికి చెందిన రాఘవేందర్ పదుకొనె, మమత దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో చిన్న కూతురు ఇంద్రార్చిత మంగళవారం విడుదలైన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో 739వ ర్యాంకు సాధించింది. ఇంద్రార్చిత తండ్రి షాద్‌నగర్‌లో ఓ బేకరీ నిర్వహిస్తున్నారు. ఇంద్రార్చిత షాద్‌నగర్‌లోని హెరిటేజ్ వ్యాలీ పాఠశాలలో 1నుంచి పదో తరగతి చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఆఫ్ ఉమెన్స్‌లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. అక్కడి నుంచి ఇగ్నో యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివారు. పబ్లిక్ సర్వీస్ పట్ల ఆసక్తి పెంచుకున్న ఆమె ఢిల్లీలో కోచింగ్ తీసుకుని సివిల్స్‌కు సిద్ధమయ్యారు. ఆరో ప్రయత్నంలో లక్ష్యాన్ని చేరుకున్నారు.

ఫస్టియర్ 16 వ స్థానం | **EXAM RESULTS** | **సెకండియర్ 24 వ స్థానం**

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మరోసారి వెనుకబాటే..

- గతేడాదితో పోలిస్తే పర్వాలేదనిపించిన రిజల్ట్స్
- తగ్గిన పర్సెంటేజీ
- ఎప్పటిలాగే బాలికలదే పైచేయి



వికారాబాద్: గతంతో పోలిస్తే స్థానం పరంగా ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు కాస్త మెరుగైన రిజల్ట్స్ సాధించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను పరిగణలోకి తీసుకుంటే ఫలితాల పరంగా జిల్లా కొంత పైకి ఎగబాకింది. పర్సెంటేజీ పరంగా మాత్రం గతేడాదితో పోలిస్తే వెనుకబాటే కనిపిస్తుంది. మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ ఇంటర్ ఫలితాలు విడుదల చేసింది. ఈ ఫలితాల్లో మొదటి, ద్వితీయ సంవత్సరాల్లోనూ వెనుకబాటులోనే ఉన్నాం. గతంతో పోలిస్తే ఫస్ట్ ఇయర్‌లో కాస్త పరవాలేదనిపించారు. రాష్ట్రంలో మన జిల్లా మొదటి సంవత్సరం 16వ, రెండవ సంవత్సరం 24వ స్థానాల్లో నిలిచింది. ఈ ఏడాది సైతం విద్యార్థులు అత్తెసరు మార్కులే సాధించారు. ఉత్తీర్ణత శాతంలో బాలికలదే పైచేయి సాధించారు.

ఒకేషనల్‌లో ఓకే

ఒకేషనల్ కోర్సులో గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం పెరిగింది. మొత్తంగా చూస్తే ఈ ఏడాది మొదటి సంవత్సరంలో బాలికలు 66.94, బాలురు 50.76 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక ద్వితీయ సంవత్సరంలో బాలురు 59.73 శాతం ఉత్తీర్ణులు కాగా బాలికలు 73.32 శాతం ఉత్తీర్ణత సాధించారు.

పర్యవేక్షణ లోపమే కారణమా..?

ఇంటర్ ఫలితాల్లో జిల్లా వెనకబాటుకు కారణం అధికారుల పర్యవేక్షణ లోపమే అని చర్చలు వినిపిస్తున్నాయి. ఏడాది నుంచి నోడల్ అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో వికారాబాద్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. ఆయన ఒక్కరోజు కూడా ఇతర కళాశాలల సందర్శించిన దాఖలాలు లేవని చర్చసాగుతోంది. ఇంటర్ బోర్డు అధికారులు ఏడాదికోసారి కూడా కన్నెత్తి చూడడం లేదనే అపవాదు ఉంది. ఈ ప్రభావం ఫలితాలపై కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ప్రతి ఏటా ఫలితాల పరంగా జిల్లా వెనకబాటుకు గురవుతున్నా.. ప్రజాప్రతినిధులు,, జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

సమీక్షించుకుంటాం



వికారాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాలపై సమీక్షించుకుంటాం. కళాశాలల వారీగా ఫలితాలపై ఆరా తీస్తాం. గతానికి భిన్నంగా ఈ ఏడాది ఫలితాల కోసం పలు మార్లు సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాం. మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతాం.

– శంకర్‌నాయక్, డీఐఓ, వికారాబాద్ జిల్లా

ఇంటర్ ఫలితాలు

మొదటి సంవత్సరం	
విద్యార్థులు	6,418
ఉత్తీర్ణులు	3,820
ఉత్తీర్ణత శాతం	59.52

ద్వితీయ సంవత్సరం	
విద్యార్థులు	5,589
ఉత్తీర్ణులు	3,761
ఉత్తీర్ణత శాతం	67

ఒకేషనల్ మొదటి సంవత్సరం	
విద్యార్థులు	1,496
ఉత్తీర్ణులు	1,032
ఉత్తీర్ణత శాతం	68.98

ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం	
విద్యార్థులు	1,200
ఉత్తీర్ణులు	869
ఉత్తీర్ణత శాతం	72.42

గురుకుల విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు



దీక్షిత, ఫస్టియర్ ఎంపీసీ 467



స్పందన, ఫస్టియర్ ఎంపీసీ 467



భార్గవి, ఫస్టియర్ ఎంపీసీ 438

తాండూరు టౌన్: ప్రభుత్వ గురుకుల బాలికల కళాశాలల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. స్థానిక తెలంగాణ బాలికల గురుకుల కళాశాల (కోకట్) విద్యార్థినులు సి.దీక్షిత, స్పందన ఎంపీసీ ఫస్టియర్‌లో 470 మార్కులకు గాను 467 మార్కులు, జోగి భార్గవి బైపీసీ ఫస్టియర్‌లో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకర్లుగా నిలిచారు. ప్రిన్సిపల్ ప్రవీణ, అధ్యాపకులు వారిని అభినందించారు. భార్గవి తండ్రి జోగి బాబు సాధారణ ఆటో డ్రైవర్. భవిష్యత్‌లో మంచి ఉద్యోగం సాధించి కుటుంబాన్ని బాగా చూసుకోవడమే తన లక్ష్యమని భార్గవి తెలిపింది. ఇదే కాలేజీలో ఎంపీసీ ఫస్టియర్ చదివి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించిన దీక్షిత, స్పందన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మంచి ఇంజినీర్ కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులు

తాండూరు టౌన్: గతంలో ప్రైవేటు పాఠశాలలకు పరిమితమైన గ్రాడ్యుయేషన్ డే మంగళవారం పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నల్ల కోటు, టోపి ధరించి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన సామాజిక కార్యకర్త, తాండూరు సత్యసాయి ట్రస్ట్ అధ్యక్షుడు జగదీశ్వర్ సింగ్ ఠాకూర్, మాజీ కౌన్సిలర్ సంగీతా ఠాకూర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ రాధ, ఏఎన్‌ఎం శాంత, ఆశ వర్కర్ సుజాత, ఆయమ్మ అనితను అతిథులు ఘనంగా సన్మానించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా అధికారులు

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యేల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక
- కలెక్టర్ ప్రతీక్‌జైన్

అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్‌ఆర్‌ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, గృహ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ముందుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సిఫార్సు జాబితాలను పరిగణలోకి తీసుకుని ఎమ్మెల్యేల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అధికారులకు సూచించారు. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ, రికార్డుల్లో మార్పులు చేర్పులు వంటి తదితర సేవలపై అధికారులు దృష్టి సారించి, భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నందున ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, హౌసింగ్ ఈఈ కృష్ణయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



దుకాణాల వద్ద జనాలు

తిరునాళ్లలో జన సందోహం

తాండూరు భావిగి భద్రేశ్వర స్వామి తిరునాళ్లలో మంగళవారం జన సందోహం నెలకొంది. రథోత్సవం, లంకా దహన కార్యక్రమాల తర్వాత దేవాలయం నుంచి బస్వణ్ణ కట్ట వరకు పక్షం రోజుల పాటు తిరునాళ్లు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా దుకాణాలు వెలిశాయి. అన్నివర్గాల ప్రజలు జాతరకు వచ్చి, ఇక్కడ లభించే ప్రత్యేకమైన వస్తువులను కొనుగోలు చేస్తారు.

– తాండూరు



కిటకిటలాడుతున్న జాతర

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్
- కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్, చిత్రంలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టీఆర్‌ఆర్, బీఎంఆర్

అనంతగిరి: జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలెయాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజా అవసరాలకు తగినట్లుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. బోర్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యచరణతో ప్రజలకు సేవలందించాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి మల్లేశం వివరించారు. అనంతరం వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామగ్రిని అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన అవసరం

పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషక ఆహారంను అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏప్రిల్ 8న ప్రారంభమైన పోషణ పక్షం ఆరోగ్య ఉత్సవాలు 22న ముగిసాయి. ఈ ముగింపు వేడుకలకు స్పీకర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలు చిన్నారుల జీవనశైలిలో మార్పులు తెచ్చేందుకు ఉపకరిస్తాయన్నారు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను వివరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ సంసిద్ధత కార్యకలాపాల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు అంగన్వాడీల్లో అందించే పోషక ఆహార పదార్థాల ప్రదర్శనకు స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్టాళ్లను పరిశీలించిన సభాపతి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఇన్‌చార్జి డీడబ్ల్యూఓ జయసుధ, సీడీపీఓ రజిత, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, మెహరున్నీసా బేగం ప్రవీణ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పోషక ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

ఇంద్రారెడ్డి ఆశయసాధనకు కృషి

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి



కౌకుంట్లలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సబితారెడ్డి, కుటుంసభ్యులు, నాయకులు

చేవెళ్ల: స్వర్గీయ హోంశాఖ మంత్రి పి.ఇంద్రారెడ్డి ఆయశ సాధనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కౌకుంట్లలో మంగళవారం ఆయన సమాధి వద్ద ఆమె కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి వారసురాలిగా రాజకీయంలోకి వచ్చిన తనకు 25 ఏళ్లుగా అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, అభివృద్ధి, ఈప్రాంత సమస్యల పరిష్కారమే ఇంద్రారెడ్డి ఆశయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, శుభప్రద్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌వన్‌గా ఉన్న రాష్ట్రాన్ని జీరో చేశారు

ఇంద్రారెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న సబితారెడ్డి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణను కేసీఆర్ నంబర్ వన్ స్థానంలోకి తీసుకెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జీరోస్థాయికి దిగజార్చారని మండిపడ్డారు. పరిస్థితి ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోందన్నారు. మళ్లీ కేసీఆర్, బీఆర్ఎస్ పాలన రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ నెల 27 వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

వేసవిలో జాగ్రత్తగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నారాయణరెడ్డి

మోమిన్‌పేట: వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో బాలాజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో ఎండను తట్టుకొనేందుకు తెల్లని గుడ్డను తలపై చుట్టు కోవాలన్నారు. చల్లని నీరు కంటే కుండలోని నీటిని తాగడం మంచిదన్నారు. అలాగే నీటిలో ఓఆర్ఎస్‌ను కలుపుకొని తాగాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అడివిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

యాలాల: ఇటీవల పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రత్యేక పోర్టల్ సాయంతో బాధితుడికి యాలాల పోలీసులు అప్పగించారు. కొడంగల్ పట్టణానికి చెందిన నిఖిష్‌కుమార్ ఇటీవల కోకట్ మైనార్టీ కాలేజీ సమీపంలో తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. యాప్ సాయంతో మొబైల్‌ను గుర్తించిన పోలీసులు మంగళవారం బాధితుడికి ఎస్ఐ గిరి చేతుల మీదుగా అందించారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలు సరితను సన్మానిస్తున్న నాయకులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం మంబాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సరిత దంపతులను కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి సన్మానించారు. మంగళవారం పాఠశాల్లో ఉపాధ్యాయురాలి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వైఫూఫ్, ప్రకాశం, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న యువకులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ సరగాళ్ల శ్రీనివాస్‌కు అదే గ్రామానికి చెందిన యువకులు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమవ్వడంతో సామగ్రి అగ్నికి బూడిదయింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకులు కలిసి మంగళవారం బాధితుడు శ్రీనివాస్‌కు రూ.10 వేల నగదు అందజేశారు. అలాగే గాజీపూర్‌కు చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ బాధితుడికి రూ.పది వేల సహాయం చేశారు.

రజతోత్సవ సభకు తరలిరండి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుల్కచర్ల: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు కొత్తబలిజ రాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ఆవిర్భావంలో తెలంగాణ రాష్ట్ర సమితి పాత్ర కీలక భూమిక పోషించిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణరాజప్ప, నాయకులు రాములు, కృష్ణయ్య, అంజనేయులు, మొగులయ్య, రఘు, ఆనంద్, అంగూర్, శ్రీశైలం, వెంకటయ్య, బండవెల్కిచర్ల రాములు, మహేశ్వరం రాములు, సంజీవ్, తిరుపతయ్య, జంగం, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి బడా బాబులే మిన్న

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు: బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల కంటే బడా బాబుల ప్రయోజనాలే మిన్నాగా మారాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జైబాపు, జై భీమ్, జైసంవిధాన్' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కొందుర్గు ఎస్సీ కాలనీ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ వద్ద షాద్‌నగర్ వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కొందుర్గులో ఆయన మాట్లాడుతూ.. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అంటే బీజేపీ ప్రభుత్వానికి గిట్టదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత బారతీయులందరిపై ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

స్థాయి పెంచరు.. సేవలందించరు

- దౌల్తాబాద్ పీహెచ్‌సీ దుస్థితి
- 24 గంటలు వైద్య సేవలు ఉండాలని స్థానికుల వేడుకోలు



దౌల్తాబాద్ పీహెచ్‌సీ

దౌల్తాబాద్: ప్రభుత్వ వైద్యం రోగులకు పూర్తిస్థాయిలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో 12 గంటల పీహెచ్‌సీ మాత్రమే ఉండంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. దీంతో గత్యంతరం లేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. ఇక్కడ ఉన్న పీహెచ్‌సీని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడంలేదు.

20 ఏళ్ల కిందట ప్రారంభం

దౌల్తాబాద్‌లో 20 ఏళ్ల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో 12 గంటల ఆస్పత్రిగా మంజూరు చేశారు. ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతుంది. ప్రస్తుతం దౌల్తాబాద్ పీహెచ్‌సీ కర్ణాటక సరిహద్దున ఉంది. మండలంలో చాలా తండాలున్నాయి. అలాగే 33 గ్రామ పంచాయతీలున్నాయి. వాటి పరిధిలోని ప్రజలకు ఏదైనా ఆరోగ్య పరంగా సమస్య వస్తే పీహెచ్‌సీకి వెళ్లాల్సి వస్తుంది. 12 గంటల పాటే ఆస్పత్రి ఉండడంతో అవస్థలు పడుతున్నారు. ఎవరికైనా అత్యవసర వైద్య సేవల అవసరం ఉంటే గత్యంతరం లేక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్తున్నారు. ఫలితంగా జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

సేవలకు సమయం అడ్డంకి

ఇక్కడి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు, కాంట్రాక్ట్ బేసిక్‌లో ఫార్మసిస్టు, స్టాఫ్‌నర్సు ఉన్నారు. రెగ్యులర్ ఏఎన్ఎం ఒకరు, 8 మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ ఉన్నారు. వీరితో వైద్యసేవలను కొనసాగిస్తున్నారు. కానీ వీరందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే విధుల్లో ఉంటారు. మిగతా సమయంలో పీహెచ్‌సీ మూసి ఉంటుంది. కేవలం నాలుగు పడకల ఆస్పత్రిగానే ఉంది. నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదాలు అత్యవసర సమయాల్లో వైద్యసేవలు అందడం కష్టంగా మారింది.

పట్టించుకోని పాలకులు

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలని మండల ప్రజలు కొన్నేళ్లుగా కోరుతున్నా ఇంతవరకు మోక్షం కలగడంలేదు. మండలానికి వచ్చిన మంత్రులకు చాలా రోజుల నుంచి విన్నవిస్తున్నా ప్రయోజనం లేదు. గత ప్రభుత్వంలో స్థానిక నాయకులు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావుకు వినతిపత్రం అందించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారే తప్పా మంజూరు మాత్రం చేయడం లేదు. ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారని.. ఇప్పటికైనా 24 గంటల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయించేలా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



కుల్కచర్ల: తిర్మలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల: రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, బ్లాక్-బి అధ్యక్షుడు భరత్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ భరత్‌కుమార్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు జంగయ్య, ప్రకాష్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రాంచంద్రయ్య, ఉమాశంకర్, ఆనందం పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

దోమ: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ బంగ్ల యాదయ్యాగౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శివారెడ్డిపల్లి గ్రామంలో డీసీఎమ్మెఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెఎస్ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన నాయకులు



బాధితులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

దుద్యాల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మెరుగు వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం దుద్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన పేదలకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందన్నారు. గ్రామానికి చెందిన రాములుకు రూ.25 వేలు, వెంకటమ్మ రూ.95 వేలు, సంజీవ్‌కుమార్ రూ.34 వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా, శ్రీశైలంగౌడ్, కృష్ణ, సత్యనారాయణ, ఖలీల్ పాషా, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం



ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నర్సింహారెడ్డి తదితరులు

తాండూరు రూరల్: మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి పేదల పక్షపాతని సిటీ కేబుల్ ఎండీ నర్సింహారెడ్డి(బాబన్న) అన్నారు. ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా కోటబాసుపల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఇంద్రారెడ్డి అని కొనియాడారు. మల్కాపూర్, కోటబాసుపల్లి, సిరిగిరిపేట్ గ్రామాల్లో ప్రభుత్వ నాపరాతి గని భూములను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, నాగప్ప, వీరారెడ్డి, విజయసారథి, శ్రీనివాస్, బురానోద్దీన్, విఘ్నేష్, గౌసోద్దీన్, కుర్వరాజు, రవి, నర్సింలు, బాల్‌రాజ్, సాయప్ప, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వెంకటేష్

పరిగి: ఉపాధిహామీ కూలీలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాపోల్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కారణంగా కూలీలు మంచి నీటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వారి సమస్యను గుర్తించి ప్రతి గ్రూపునకు వాటర్ మ్యాన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎండ నుంచి కాపాడుకునేందుకు, కూలీల వద్ద టెంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

మర్పల్లి: పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేశ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మర్పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగదీశ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేస్తుందన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నిఖిల్‌రెడ్డి, నాయకులు సాయిబాబా, మనోజ్‌కుమార్, శ్రీనివాస్, వసంత్, ప్రశాంత్, రాఖేష్, వీరారెడ్డి, లింగం, మహిపాల్ తదితరులు ఉన్నారు.

సీఎంపై అసత్య ప్రచారం.. వ్యక్తికి రిమాండ్

కడ్తాల్: ఫేస్ బుక్‌లో సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. కడ్తాల్‌కు చెందిన జంబులా పాండు రంగారెడ్డి అలియాస్ రంగయ్య తన పేస్‌బుక్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సీఎం రేవంత్‌రెడ్డి 26 జనవరి 2025లో చనిపోయాడని, రెస్ట్ ఇన్ పీస్ అంటూ ఈనెల 20న షేర్ చేశాడు. దీనిపై స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై కేసు నమోదు చేసి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

ధారూరు: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ధారూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వికారాబాద్ జిల్లా ధారూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్(35) స్పీకర్‌ను దూషిస్తూ.. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. ఇది వైరల్ కావడంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాణిక్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా నేరం ఒప్పుకొన్నాడు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిత తెలిపారు.

రూ.10 వేల జరిమానా



జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని రిలయన్స్ మార్ట్ సూపర్ మార్కెట్‌లో మంగళవారం వికారాబాద్ మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని కారణంగా మార్ట్‌కు రూ.10 వేల జరిమానా విధించామని ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏసుదాసు తెలిపారు. ఆయన వెంట ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, శానిటరీ జవాన్‌లు వినోద్, శంకర్, చిన్నయ్య, రాజు, ఆశయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థినికి జ్ఞాపికను అందిస్తున్న అతిథులు

యాలాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయ సిబ్బందిని ఆకట్టుకున్నాయి. ఎంఈఓ రమేష్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రిష్ణారెడ్డి, రాములు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సిద్రాల శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పీఎం శ్రీ పథకంలో భాగంగా యాలాల బాలుర ఉన్నత పాఠశాల ఎంపికయిందని, ఇక నుంచి పాఠశాలలో వసతులు, అభివృద్ధికి భారీగా నిధులు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సిద్రామేశ్వర్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, బలరాం, శేఖర్, అర్చన, మంగళ, భ్రమరాంభ, ప్రశాంతి, అరుణ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్య జీవితం

ఐసీడీఎస్ సీడీపీఓ ప్రవీణ

మర్పల్లి: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని మర్పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ప్రవీణ కార్యకర్తలకు ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం మండల పరిధిలోని కల్‌ఖోడ గ్రామంలోని రైతు వేదికలో మర్పల్లి, బంట్వారం, మోమిన్‌పేట్, కోట్‌పల్లి మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో పక్షం రోజులుగా నిర్వహించిన పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా పట్లూర్ పీహెచ్‌సీ డాక్టర్ మానస హర్ష, డాక్టర్ విజయ్‌కుమార్, మర్పల్లి ఎస్ఐ సురేష్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సూపర్‌వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీఓ ప్రవీణ పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారంతోనే ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న వైద్య సిబ్బంది

చిరుధాన్యాలపై అవగాహన

తాండూరు రూరల్: పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్లు నర్సమ్మ, ఎల్లమ్మ చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో పోషక పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలో గర్భిణులు, బాలింతకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించామన్నారు.

26న 'భూభారతి'పై అవగాహన సమావేశం

ధారూరు: భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 26న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ సాజిదాబేగం ఓ ప్రకటనలో తెలిపారు. ధారూరు రైతు వేదికలో జరిగే ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు పాల్గొంటారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలు, తండాలకు చెందిన రైతులు, నాయకులు హాజరు కావాలని ఆమె సూచించారు.

తాండూరు కాలేజీల్లో అత్యుత్తమ ఫలితాలు

తాండూరు టౌన్: పట్టణానికి చెందిన సిద్దార్థ జూనియర్ కళాశాల ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీలో మౌనిక 466, భవ్యశ్రీ 465, బైపీసీలో గౌతమ్ చౌహాన్ 431, సీఈసీలో సదత్ ఇమ్రానా 483, ఎంఈసీలో కవిత 489, దీక్షిత 485 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో చందన 989, నిదా అఫ్రీన్ 989, బైపీసీలో అభినేత్రి 992, నమీర సుల్తానా 990, సీఈసీలో తహ్రీన్ షేక్ 973, శ్రావ్య 922 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

సింధు కాలేజీలో

సింధు బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో మెహ్రీన్ 455, బైపీసీలో అఫ్రీన్ 434, సీఈసీలో సమీర అంజుమ్ 481, ఎంఈసీలో హుమేర 448 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో సంధ్య 983, బైపీసీలో అఫ్సీన్ 993, సీఈసీలో సఫూర 984, ఎంఈసీలో సురయ్యా 904 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. కళాశాల వ్యవస్థాపకులు రంగారావు, ప్రిన్సిపాల్ సంగీత విద్యార్థినులను అభినందించారు.

చైతన్య కళాశాలలో....

ఫస్టియర్ ఎంపీసీలో ఆశా అశ్రీన్ 466, బైపీసీలో ఫజానర్గీస్ 433, సిఈసిలో మహేక్ ఫాతిమా 478 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో రాయలా షేక్ 985, బైపీసీలో సల్బాబి 955, సీఈసీలో రాహుల్ 895 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జగ్జీవన్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.



మౌనిక, ఎంపీసీ 466



అభినేత్రి, బైపీసీ 992

భాష్యం కళాశాలలో....

ఫస్టియర్ ఎంపీసీలో రుచితారెడ్డి 467, బైపీసీలో అనూష 437, సీఈసీలో అక్షిత 474, ఎంఈసీలో సాయిసుదీప్త 411 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో వరుణ్ 983, వర్ష 983, బైపీసీలో నందిని 971, సీఈసీలో చేతన్ 957, ఎంఈసీలో నందిని 880 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సోమ్‌నాథ్ తెలిపారు.



అఫ్రీన్, బైపీసీ 434



అఫ్సీన్ బైపీసీ 993

ఆర్ట్స్ గ్రూపులో ప్రత్యేకం

ఆర్ట్స్ గ్రూపులలో ఎప్పటిలాగే వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. సీఈసీ సెకండియర్‌లో ఆకాశ్ 931 మార్కులు, కావ్య 892, గాయత్రి 874, రెహాన్ 828, ఫస్టియర్‌లో హరిప్రసాద్ 414, ఆనంద్ 401 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు.



ఆకాశ్, సీఈసీ 931



హరిప్రసాద్, సీఈసీ 414

ప్రైవేటులో మార్కుల వరద

అనంతగిరి: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు కాలేజీల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి, అందరి అభినందనలు అందుకుంటున్నారు.



దీపిక, ఎంపీసీ 468



సాదియా, బైపీసీ 425



ఇందు, ఎంపీసీ 987



కీర్తి, బైపీసీ 994

ఫలితాల్లో మేటి ఏసీఆర్ భృంగీ

వికారాబాద్‌లోని ఏసీఆర్ భృంగీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సత్తాచాటారని కాలేజీ కార్యదర్శి ప్రమీలచంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులతో పాటు ఇందుకోసం కృషి చేసిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.

రిజల్ట్స్‌లో టాప్ 'గౌతమి'



శృతికరెడ్డి, ఎంపీసీ 989

ఇంటర్ ఫలితాల్లో వికారాబాద్‌లోని గౌతమి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని కరస్పాండెంట్ రాజవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



అయేషా ఫాతిమా, బైపీసీ 981



మల్లేశ్, ఎంపీసీ ఫస్టియర్ 455

సిద్దార్థ ప్రభంజనం

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని సిద్దార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కూర జయదేవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు.



నవ్యప్రణతి ఎంపీసీ 992



అఫియా మెహజబీన్ బైపీసీ 990



స్పందన ఎంపీసీ ఫస్టియర్ 467



అక్షిత బైపీసీ ఫస్టియర్ 435



జుబీన్ సీఈసీ ఫస్టియర్ 485